www.aksharadarbar.com
శుక్రవారం 13, సెప్టెంబర్ 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :188 | పేజీలు : 05 | వెల : 05

శాంతి భద్రతలకు విఘాతం కలగొద్దు

- రెచ్చగొట్టే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలి
- ఎమ్మెల్యే కౌశిక్ వివాదం నేపథ్యంలో డీజీపీకి సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు
- ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దు..
- తెలంగాణ డీజీపీ జితేందర్ హెచ్చరిక

02

ఫిజికల్ కలెక్షన్!

సీఎంఆర్ కోసం ప్రభుత్వం రైస్ మిల్లులకు ధాన్యం కేటాయింపు

- నిర్దేశిత గడువు ప్రకారం సీఎంఆర్ డెలివరీ చేయని కొన్ని రైస్ మిల్లులు
- రైస్ మిల్లుల్లో ఫిజికల్ వెరిఫికేషన్ చేపట్టిన అధికారులు
- ధాన్యం నిల్వల్లో తేడా ఉన్నట్లు వెలుగులోకి వస్తున్న వైనం
- బాధ్యులపై చర్యలు తీసుకోవడానికి బదులు బేరసారాలకు ఛాన్స్
- అందిన కాడికి దండుకుని అక్రమార్కులకు హెల్ప్
- హనుమకొండ జిల్లాలో చర్చనీయమైన పీపీ వ్యవహారం

ప్రభుత్వ శాఖల్లో కొందరు అధికారులు కంచె చేను మేసిన తరహాలో వ్యవహరిస్తున్నారు. అక్రమార్జనే టార్గెట్ గా ముందుకు సాగుతున్నారు. ఈ నేపథ్యంలో తమ పరిధిలో అక్రమాలను గుర్తించి వాటిని క్యాష్ చేసుకుంటున్నారు. ఉన్నతాధికారులు సైతం తమ స్వప్రయోజనాలే లక్ష్యంగా పెట్టుకోవడంతో అక్రమాలకు అడ్డూ అదుపు లేకుండా పోతుంది. దీంతో అక్రమార్కులు సేఫ్ గా ఉంటున్నారు. కీలకమైన పౌరసరఫరాల శాఖలోనూ ఇదే పరిస్థితి కొనసాగుతుంది. ప్రభుత్వం కేటాయించిన ధాన్యాన్ని మార్కెట్ కు తరలించిన రైస్ మిల్లర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు అందిన కాడికి దండుకోవడానికే ప్రాధాన్యం ఇస్తుండటం విమర్శలకు తావిస్తోంది. ఫిజికల్ వెరిఫికేషన్ (భౌతిక ధ్రువీకరణ) లో ధాన్యం నిలువల్లో తేడాలు ఉన్నట్లు బయటపడగానే బాధ్యులపై వేటు వేయటానికి బదులు బేరసారాలకు అవకాశం ఇస్తున్నారు. ఈ క్రమంలో అవగాహన కుదరగానే ముడుపులు పుచ్చుకొని సర్దుబాటు కోసం ఛాన్స్ ఇస్తూ అక్రమార్కులకు సహకరిస్తున్నారు. తాజాగా కొద్ది రోజుల నుంచి హనుమకొండ జిల్లాలో ఇదే జరుగుతున్నట్లు తెలిసింది. - అక్షరదర్బార్, నిఘా విభాగం

05



మరిన్ని కథనాలు రేపటి సంచికలో

కేజ్రీవాల్‌కు బిగ్ రిలీఫ్

- సీబీఐ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రికి బెయిల్ మంజూరు
- గతంలోనే ఈడీ కేసులో బెయిల్ ఇచ్చిన సుప్రీంకోర్టు
- ఢిల్లీ మద్యం కేసులో మార్చి 21న అరెస్టయిన ఆప్ అధినేత

03

పోరాట యోధుడిని కోల్పోయాం..

03

- దేశ రాజకీయాల్లో ఏచూరిది చెరగని ముద్ర
- కమ్యూనిస్టు యోధుడికి మంత్రి సీతక్క ఘన నివాళి

పోలీసుల నిర్బంధంలో వినయ్ భాస్కర్

02

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

శాంతి భద్రతలకు విఘాతం కలగొద్దు

- రెచ్చగొట్టే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలి
- ఎమ్మెల్యే కౌశిక్ వివాదం నేపథ్యంలో డీజీపీకి సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు
- ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దు..
- తెలంగాణ డీజీపీ జితేందర్ హెచ్చరిక

అక్షరదర్బార్, హైదరాబాద్: ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, అరెకపూడి గాంధీ మాటల యుద్ధంతో హైదరాబాద్‌లో నెలకొన్న హైటెన్షన్ వాతావరణంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకోవాలని డీజీపీని ఆదేశించారు. రెచ్చగొట్టే గొడవలు సృష్టించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిస్థితులపై ఢిల్లీ నుంచి సీఎం ఆరా తీశారు. రాజకీయ కుట్రలను ఏమాత్రం సహించేదిలేదన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసే పనిలో బీఆర్ఎస్ ఉందని మండిపడ్డారు. ముఖ్యంగా రెచ్చగొట్టే గొడవలు సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసువాలని డీజీపీని ఆదేశించారు.

బీఆర్ఎస్ నేతలకు డీజీపీ వార్నింగ్

బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ మధ్య నెలకొన్న వివాదం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశం అవుతోంది. ఈక్రమంలో బీఆర్ఎస్ నేతల తీరుపై డీజీపీ జితేందర్ మండిపడ్డారు. ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకునేందుకు ప్రయత్నించవద్దని హెచ్చరించారు. హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ పరిధిలో ఎలాటి ఆందోళనలకు అవకాశంలేదని తెలిపారు. విద్వేషాలను రెచ్చగొడితే ఏమాత్రం సహించబోమని హెచ్చరించారు. తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీస్తే ఊరుకోబోమని అన్నారు. కాగా, ఇద్దరు ఎమ్మెల్యేల మధ్య నెలకొన్న వివాదం గురువారం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసిన విషయం తెలిసిందే. చివరికి ఈ వివాదం పలువురు బీఆర్ఎస్ కీలక నేతల అరెస్ట్‌ల వరకు వెళ్లింది. ఈ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనర్లతో డీజీపీ డాక్టర్ జితేందర్ సమావేశం నిర్వహించారు. ట్రై కమిషనరేట్‌లలో శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని ఉద్ఘాటించారు. ప్రజలు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దని డీజీపీ విజ్ఞప్తి చేశారు.

పోలీసుల నిర్బంధంలో వినయ్ భాస్కర్

అక్షరదర్బార్, హన్మకొండ: పార్టీ ఫిరాయింపులు, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై దాడి, మాజీ మంత్రులు అరెస్టులు, నిర్బంధాలు, వారి పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుకు నిరసనగా... బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. మీడియాతో మాట్లాడుతున్న క్రమంలో పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. పార్టీ కార్యకర్తలు, ప్రజలను కలవనివ్వరా అని పోలీసులను ప్రశ్నించారు. పార్టీ కార్యాలయంలోకి వచ్చేవారి వివరాలు ఎందుకు తీసుకుంటున్నారని, పార్టీ కార్యాలయం గేట్లను ఎందుకు మూసివేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమని అడ్డుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం హైదరాబాద్ వెళ్లేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. కొద్దిసేపు పోలీసులకు, పార్టీ శ్రేణులకు వాగ్వాదం జరిగింది.

అరెస్టులు.. నిర్బంధాలు

- గులాబీ నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ ఆందోళనలు

అక్షరదర్బార్, హైదరాబాద్: కౌశిక్‌రెడ్డి, అరికెపూడి గాంధీ వివాదం నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా అరెస్టులు.. నిర్బంధాలు కొనసాగాయి. ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసులు పలువురు బీఆర్ఎస్ నాయకులు, ఎమ్మెల్యేలను అదుపులోకి తీసుకోవడంతో అరెస్టులపై రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు వ్యక్తమయ్యాయి. తమ నేతలను విడిచిపెట్టాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నాయకులు, కార్యర్తలు రహదారులను దిగ్బంధం చేశారు. కాగా, బీఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టుల పట్ల మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా తమ పార్టీ నాయకులు, కార్యకర్తలను ఎక్కడికక్కడ ముందస్తు అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా

ఖండించారు. అరెస్టు చేసిన బీఆర్ఎస్ శ్రేణులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేయకుండా, బీఆర్ఎస్ శ్రేణులను అరెస్టులు చేయడం అప్రజాస్వామికమన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎమ్మెల్యేపై దాడి చేసిన ఎమ్మెల్యే గాంధీ, వారి అనుచరులు, కాంగ్రెస్ గూండాలను అరెస్టు చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

కోట చెరువును పరిశీలించిన కలెక్టర్, సీపీ

గణేష్ నిమజ్జనం ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం

అక్షరదర్బార్, హన్మకొండ: ఈనెల 16వ తేదీన ట్రైసిటీ పరిధిలో గణేష్ నిమజ్జనం నేపథ్యంలో వరంగల్ నగరంలో ప్రధానమైన కోట చెరువును వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద, మున్సిపల్ కమిషనర్ అశ్వనీ తానాజీ వకాడే, సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, వరంగల్, ట్రాఫిక్ ఏసీపీలు నందిరాంనాయక్, సత్యనారాయణతోపాటు నీటి పారుదల, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, విద్యుత్ అధికారులు పరిశీలించారు. నిమజ్జన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో సీపీ, కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష చేశారు. ముఖ్యంగా నిమజ్జనం జరిగే ప్రాంతంలో ఏర్పాటు చేయాల్సిన క్రేన్లు, సిబ్బంది నియామకం, విద్యుత్ ఏర్పాట్లు, బారికేడ్ల నిర్మా ణం, తెప్పల ఏర్పాటుపై అధికారులతో చర్చించారు.

సీతారాం ఏచూరికి ఘన నివాళి

వరంగల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి

అక్షర దర్బార్, సుబేదారి: ప్రముఖ కమ్యూనిస్టు, సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి, జేఎన్యూ పూర్వ విద్యార్థి నేత సీతారాం ఏచూరికి వరంగల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ హాల్లో ఘన నివాళి అర్పించారు. ఈసందర్భంగా వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్ మాట్లాడుతూ పీడిత, తాడిత అణగారిన వర్గాలవైపు నిలబడి గొంతుకై ఎలుగెత్తిన వామపక్షయోధుడు ఏచూరి అని కొనియాడారు. కార్మికుల కోసం, కర్షకుల కోసం నిరంతరం

పోరాటాలు చేసిన యోధుడన్నారు. ఏచూరి మరణం వామపక్షాలకు తీరని లోటని అన్నారు. విద్యార్థి దశ నుండి రాజకీయాల్లో అడుగుపెట్టిన దాదాపు నాలుగు దశాబ్దాలకుపైగా జాతీయ రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించారని గుర్తుచేశారు. దేశ రాజకీయాలలో చరిత్ర సృష్టించిన మహా నాయకుడు ఏచూరి అన్నారు. కార్యక్రమంలో వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్, హనంకొండ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి లాడే రమేష్, బార్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి షేక్ నబీ, న్యాయవాదులు గంజి గణేష్, కొత్తపల్లి చిరంజీవి, డాక్టర్ సయ్యద్ వలి ఉల్లా ఖాద్రీ,షేక్ రఫీ, సిరిమల్ల అరుణతోపాటు రాజు, విక్రం తదితరులు పాల్గొన్నారు.

రైలు కిందపడి టెన్త్ విద్యార్థి ఆత్మహత్య

అక్షరదర్బార్, కాజీపేట : చిల్పూరు మండలం పంగాలపల్లి రైల్వే గేటు వద్ద రైలు కిందపడి టెన్త్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. స్టేషన్ ఘనపూర్ మండలం శివునిపల్లిలోని సెయింట్ థామస్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి.. శుక్రవారం ఉదయం హాస్టల్ నుండి పారిపోయాడని యాజమాన్యం తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చింది. అలాగే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు సైతం చేశారు. ఈక్రమంలోనే రైలు కింద పడి చనిపోవడం కలకలంరేపింది. కాగా, విద్యార్థి పారిపోవడానికి పాఠశాలకు వాచ్‌మెన్ లేకపోవడమే కారణమని మృతుడి కుటుంబసభ్యులు ఆరోపించారు. వాచ్‌మెన్ లేకుండానే నిర్లక్ష్యంగా పాఠశాలను యాజమాన్యం నడుపుతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆత్మహత్యకు గల పూర్తి కారణాలు తెలియాల్సి ఉంది.

కేజ్రీవాల్‌కు బిగ్ రిలీఫ్

సీబీఐ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రికి బెయిల్ మంజూరు

గతంలోనే ఈడీ కేసులో బెయిల్ ఇచ్చిన సుప్రీంకోర్టు

ఢిల్లీ మద్యం కేసులో మార్చి 21న అరెస్టయిన ఆప్ అధినేత

అక్షరదర్బార్, న్యూఢిల్లీ : ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు సర్వోన్నత న్యాయస్థానం శుక్రవారం బెయిల్ మంజూరు చేసింది. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో సీబీఐ అరెస్టును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మా సనం విచారణ పూర్తిచేసి.. తీర్పును రిజర్వ్‌లో ఉంచిన విషయం తెలిసిందే. తాజాగా, ఈ పిటిషన్‌పై తీర్పును వెలువరించింది. కేజ్రీవాల్ తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. మద్యం పాలసీ కేసులో సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో కేజ్రీవాల్ పేరు లేదని, ఆయనకు బెయిల్ మంజూరుచేయాలని రెండుసార్లు సుప్రీంకోర్టు, ఒకసారి ట్రయల్ కోర్టు ఆదేశించాయని సింఘ్వీ అన్నారు. ఇప్పటికే ఈడీ కేసులో కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. తాజాగా, సీబీఐ కేసులో ఆయనకు బెయిల్ రావడంతో జైలు నుంచి విడుదల కానున్నారు. ఇక, షరతులతో కూడిన బెయిల్ ఇచ్చిన సుప్రీంకోర్టు.. మద్యం పాలసీ కేసు గురించి ఎక్కడా మాట్లాడవద్దని ఆదేశించింది. రూ.10 లక్షల పూచీకత్తు, ఇద్దరు షూరిటీతో సంతకాలు ఉండాలని తెలిపింది. అలాగే, ట్రయల్ కోర్టు విచారణకు హాజరుకావాలని స్పష్టం చేసింది.

సబ్బండ వర్గాల అభివృద్ధే లక్ష్యం

పీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి

అక్షర దర్బార్, నెక్కొండ : సబ్బండ వర్గాల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనతో ముందుకు వెళ్తుందని పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి అన్నారు. నెక్కొండ మండలంలోని దీక్షకుంట గ్రామంలో మాల కులస్తులకు నర్సంపేట ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి సీడీఎఫ్ నిధులనుంది 5 లక్షల రూపాయలతో కమ్యూనిటీ భవనం మంజూరు చేయగా భూమి పూజ చేశారు. ఈ కమ్యూనిటీ భవన నిర్మా ణ శంకుస్థాపన కార్యక్రమానికి సొంటిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కిఅశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, మండల కాంగ్రెస్ కుసుమ చెన్నకేశవులు, చల్ల శ్రీపాల్ రెడ్డి, దీక్షకుంట పార్టీ అధ్యక్షుడు మెరుగు కుమార్ స్వామి, గ్రామ కాంగ్రెస్ నాయకులు పులి నవీన్, రాంబాబు, కిరణ్, బిక్షపతి, జమండ్ల రంజిత్, కారు కరుణాకర్, కారు పెద్ద నర్సయ్య, పొనకంటి ఏసు తదితరులు పాల్గొన్నారు.

పోరాట యోధుడిని కోల్పోయాం..

- దేశ రాజకీయాల్లో ఏచూరిది చెరగనీ ముద్ర
- కమ్యూనిస్టు యోధుడికి మంత్రి సీతక్క ఘన నివాళి

అక్షరదర్బార్, ములుగు : కామ్రేడ్ సీతారాం ఏచూరి భారత రాజకీయాల్లో ప్రముఖ వ్యక్తిగా గుర్తింపు పొందారని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. వామ పక్షయోధుడు, సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసం దర్భంగా ఆమె మాట్లాడుతూ.. దశాబ్దాలుగా అణ గారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడుతూ భారత కమ్యునిస్టు రాజకీయాలపై చెరగని ముద్ర వేసుకున్న ప్రజా ఉద్యమకారుడు సీతారాం ఏచూరి అన్నారు. ఇలాంటి గొప్ప నాయకుడిని కోల్పోవడం నిజంగా బాధాకరం అన్నారు. పార్ల మెంటులో ఎన్నో సమస్యలను ప్రజల కోసం చర్చించి, ప్రశ్నించిన మేటి నాయకుడిగా గుర్తింపు పొందారన్నారు. విలువలు, సిద్ధాంతాల కలబో తగా తన రాజకీయ ప్రస్థానాన్ని చివరి వరకు కొనసాగించిన సీతారం ఏచూరి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి మంత్రి సీతక్క ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు.

వార్డులవారీగా ఓటరు జాబితా సిద్ధం...

అక్షరదర్బార్, కేసముద్రం : గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియలో కీలకమైన ఓటర్ జాబితా ముసాయిదా సిద్ధమైందని మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల నోటీసు బోర్డుపై ఉంచామని ఎంపీడీవో ఉదయశ్రీ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఉదయశ్రీ ఆధ్వర్యంలో ముసాయిదా ఓటర్ జాబితాను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండ లంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ముసాయిదా ఓటర్ జాబితాను నోటీసు బోర్డులపై ప్రదర్శించామని తెలిపారు. ఏమైనా అభ్యంతరాలుంటే సంబంధిత కార్యదర్శికి లిఖి తపూర్వకంగా తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ హరిప్ర సాద్, సూపరింటెండెంట్ సత్య ప్రకాష్, కార్య దర్శులు మధు, రాజు, శ్రీను, వినోద్, కృష్ణ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి

అక్షర దర్బార్, మల్హర్ : విద్యార్థుల ఉన్నతికి నిరంతరం శ్రమించే ఉపాధ్యా యుల కృషి ఎప్పటికీ మర్చిపోలే నిదని మల్హర్ మండ లంలోని శ్రీసాయి వాణి విద్యానికేతన్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంపత్ రావు అన్నారు. కాటారం మండల కేంద్రంలో కేం బ్రిడ్జ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ట్రస్మా కాటారం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మా న కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా కాటారం ఎస్సై మ్యాక అభినవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమనేని సంపత్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు జనగామ కార్తీక్ రావు, ఏరియా కమిటీ పరిధిలోని 18 మంది కరస్పాండెంట్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యా యులు ఎంపికైన వారిని అవార్డు లతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ట్రస్మ ఏరియా కమిటీ అధ్యక్షులు కొట్టే శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి రాజబాబు, కోశాధికారి బి వెంకటేష్ గౌడ్ తో పాటు వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

మేడిగడ్డలో పరీక్షలు

అక్షరదర్బార్, మహాదేవపూర్ : కాళేశ్వరం ప్రాజెక్టు లోని భాగమైన మేడిగడ్డ లక్ష్మీబ్యారేజీలో పూణే నుండి వచ్చిన నిపుణుల బృందం మూడవ రోజు నీటి ప్రవాహపు పరీక్షలు నిర్వహించారు. సీడబ్ల్యూ పీఆర్ఎస్ నిపుణులు బృందం బుధవారం నుండి నీటి ప్రవాహపు అంచనా పరీక్షలను ప్రారంభిం చారు. అకౌస్టిక్ డాప్లర్ కరెంట్ ప్రొఫైల్లర్ పరికరంను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బోటుకు అమర్చి పూణేకు చెందిన సెంట్రల్ వాటర్ రీసెర్చ్ పవర్ స్టేషన్ శాస్త్రవేత్తలు సంపత్ నాగరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరీక్షలు నిర్వహించారు. బ్యారేజీకి 6 లక్షల 50 వేల 670 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తుండటంతో పరీక్షలు నిర్వహించారు. పూణే నిపుణుల బృందం తో పాటు ఇరిగేషన్ డీఈ సురేష్ ఉన్నారు.

మహా అన్నదానం

అక్షర దర్బార్, నర్సంపేట : పట్టణంలోని 18వ వార్డు పరిధిలో ఆర్య సమాజ్ దగ్గర ప్రతిష్టించిన వినాయక మండపం వద్ద నిర్వహించిన మహా అన్నదానం కార్యక్రమంలో టీ పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ పాల్గొని అన్నదానం చేశారు. అనంతరం గణనాథున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. కార్యక్రమంలో దొడ్డిపాటి అనిల్ నర్సంపేట పట్టణం అధ్యక్షులు బత్తిని రాజేందర్, పుల్లూరి పెద్ద రవి,పుల్లూరి చిన్న రవి, బొమ్మ గాని రాజు, రాధారపు ప్రవీణ్, పుల్లూరి మోహన్,చిప్ప నాగ, బిట్ల మనోహర్ పొనగంటి రవి, మంద హరీష్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

కుటుంబంతో సహా లారీ ఓనర్ ఆత్మహత్యాయత్నం

అక్షర దర్బార్, భూపాలపల్లి: జయశంకర్ భూపా లపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో కారల్ మార్క్స్ కాలనీకి చెందిన నగేశ్ అనే వ్యక్తి కుటుంబంతో సహా పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యా యత్నం చేశాడు. తన కొత్త లారీకి బొగ్గు తరలిచేం దుకు సభ్యత్వం ఇవ్వడం లేదంటూ ఆరోపించారు. సంఘటన స్థలానికి చేరుకొని అతని వద్ద ఉన్న పెట్రోల్ బాటిల్ లాక్కొని పోలీస్ స్టేషన్ కు తరలిం చారు.

హరీష్‌రావు అరెస్ట్ అప్రజాస్వామికం

మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నక్క చిరంజీవి

అక్షరదర్బార్, పరకాల : పాడి కౌశిక్ రెడ్డి ఇంటి పై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని సైబరాబాద్ సీపీ కార్యాలయం ముందు శాంతియుతంగా ఆందోళన చేస్తున్న సిద్దిపేట ఎమ్మె ల్యే హరీష్ రావుతో పాటు ఇతర ఎమ్మె ల్యేలను అరెస్టు చేయడం అన్యాయమని బీఆర్ఎస్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నక్క చిరంజీవి ఖండించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలకు పాల్పడడం దేనికి సంకేతమో అర్థం కావడం లేదని, ప్రశ్నించే హక్కును హరిస్తున్నారని విమర్శించారు. శాసనసభ్యులకే రక్షణ లేకపోతే సామాన్యులకు ఎక్కడ న్యాయం జరుగు తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

ప్రశ్నిస్తే అరెస్టు చేస్తారా..?

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి

అక్షరదర్బార్, మహాదేవపూర్: పార్టీ మారిన ఎమ్మెల్యేల తీరుపై ప్రశ్నిస్తే అరెస్టు చేస్తారా అని పలిమెల మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కనీసం ప్రశ్నించే హక్కును కూడా కల్పించకుండా రాష్ట్ర ప్రభుత్వం అక్రమ అరెస్టులు చేస్తుందని మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అరెస్టు అక్రమమని ఖండించారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం కూడా నేరమా అని, అలాగే ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి చేసిన వారిని అరెస్టు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను అరెస్టు చేయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు.

రాయపర్తి పీహెచ్‌సీని తనిఖీ చేసిన డీహెచ్ఎంవో..

అక్షర దర్బార్, పరకాల : రాయపర్తి పీహెచ్‌సీని జిల్లా వైద్య శాఖ అధికారిణి డాక్టర్ లలితదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీహెచ్‌సీలో అందుతున్న సేవలను పరిశీలించారు. మందుల స్టాక్, ల్యాబ్, రికార్డ్ లను పరిశీలించి సిబ్బంది పని తీరును మెరుగుపరచుకోవాలని హెచ్చరించారు. వర్షాకాలంలో గ్రామాలలో అంటువ్యాధులు ప్రబలి ప్రజలు జ్వరాలతో బాధపడుతున్నారని, అన్ని గ్రామాల్లోకి మెడికల్ క్యాంపులు పెట్టి ప్రజలకు పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. సిబ్బంది నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమం లో స్థానికి వైద్యధికారిని డాక్టర్ స్వాతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యంతోనే అభివృద్ధి సాధించవచ్చు

బిట్స్ లో ఘనంగా స్వచ్ఛతా పక్వాడా

అక్షరదర్బార్, నర్సంపేట : ఆరోగ్యకరమైన సమాజంతోనే అభివృద్ధిని సాధించవచ్చునని బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్ అన్నారు. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ వారి సూచనల మేరకు శుక్రవారం బాలాజీ టెక్నో స్కూల్లో స్వచ్ఛతా పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పరిశుభ్రతను గురించి వివరించారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎండి రియాజుద్దీన్, క్రాంతి కుమార్,భవానీ చంద్, యాకూబ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికులకు సేఫ్టీ మోకు శిక్షణ

అక్షర దర్బార్, పరకాల : హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గంలోని అన్ని మండలాల గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం సేఫ్టీ మోకు శిక్షణ కార్యక్రమం పరకాల పట్టణంలో ఆలూరు కోటయ్య, వంగ పవన్, నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఓబిసిడిఓ లక్ష్మణ్, అధ్వర్యంలో

ఆబ్కారి సీఐ తాతాజీ, హెచ్ డబ్ల్యు ఓ వెంకటరాజం, రవి, పరకాల మండల తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం అధ్యక్షుడు మార్క రామన్న గౌడ్, ఆత్మకూరు అధ్యక్షులు జనగాని భిక్షపతి గౌడ్, సంజీవు గౌడ్, రంజిత్ గౌడ్, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, గీత కార్మికులు పాల్గొన్నారు.

కార్యకర్తలను కాపాడుకుంటాం..

కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీరెడ్డి

అక్షర దర్బార్, తొర్రూరు: కొత్త, పాత అనే తేడా లేకుండా కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రెడ్డి గార్డెన్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాలకుర్తి తాజా మాజీ సర్పంచ్, రైతుబంధు సమితి మండల కన్వీనర్ వీరమనేని యాకాంతారావు, పాలకుర్తి మాజీ ఎంపీటీసీ ఎడవల్లి పురుషోత్తం, శాతాపురం మాజీ ఉప సర్పంచ్ మారుజోడు సంతోష్, ముదిరాజ్ మహాసభ నియోజకవర్గ కన్వీనర్, పాలకుర్తి దేవస్థానం మాజీ డైరెక్టర్ గూడూరు గ్రామానికి చెందిన చిక్కుడు రాములు, వల్మిడీ గ్రామానికి చెందిన ఉద్యమకారుడు చెరుకు ప్రభాకర్, దేవరుప్పుల మండలం కోలుకొండ తాజా మాజీ సర్పంచ్ కుర్నాల రవితోపాటు మండలంలోని పాలకుర్తి, శాతాపురం, గూడూరు, వల్మిడి, నర్సింగాపురం గ్రామాలకు చెందిన సుమారు 500 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు నాయకులు, కార్యకర్తలు అందరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు గుణపాఠం చెప్పినా ఆయన తీరు మారలేదని విమర్శించారు. ఓటమిని అంగీకరించకుండానే కుట్రలు చేస్తున్నాడని, కాంగ్రెస్ పార్టీలో చేరే బీఆర్ఎస్ కార్యకర్తలను అడ్డుకుంటున్నాడని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలతో మాజీ మంత్రిని పాలకుర్తి నియోజకవర్గం నుండి శాశ్వతంగా పర్వతగిరికి పంపించాలని కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సహకారంతో పాలకుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రానికి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని, కార్యకర్తలందరూ ధైర్యంగా ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు.

బాధితులకు అండగా నిలవాలి

సఖీ కేంద్రాన్ని తనిఖీచేసిన కలెక్టర్ రాహుల్ శర్మ

అక్షర దర్బార్, భూపాలపల్లి: సఖి కేంద్రం బాధితులకు ఆలంబనగా నిలవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని సఖి కార్యాలయాన్ని కలెక్టర్ రాహుల్ శర్మ మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి చిన్నయ్యతో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా సఖి కార్యాలయంలో అన్ని గదులు పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సఖి కార్యాలయంలో కొనసాగుతున్నసేవలు, బాధితులు, కేసుల వివరాలు వసతి కల్పిన, కేసుల పరిష్కారం, పెండింగ్ లో ఉన్న కేసులు తదితర వివరాలను సఖి కేంద్ర నిర్వాహకురాలును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సఖి సేవలకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించి మొక్కలు నాటారు. సఖి కేంద్రం వెనకాల నిర్మాణంలో ఉన్న చైల్డ్ హోమ్ భవనాన్ని తనిఖీ చేశారు. సఖి కేంద్రం భవనం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేయాలని కోరగా మంజూరు చేస్తామని తెలిపారు. బాధిత మహిళలకు మెరుగైన సేవలు అందించాలని బాధితుల కేసుల పరిష్కారంలో చొరవ చూపి సత్వర న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. జిల్లాలో సఖి కేంద్రం ద్వారా అనేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సేవలను విస్తరించి బాధితులకు అండగా నిలవాలని జిల్లా కలెక్టర్ సఖి కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు. కార్యక్రమంలో సిడిపిఓ అవంతి, సఖి కేంద్ర నిర్వాహకురాలు గాయత్రి, సోషల్ కౌన్సిలర్ మాధవి, అకౌంటెంట్ కృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏచూరి మరణం కమ్యూనిస్టులకు తీరని లోటు

అక్షర దర్బార్, తొర్రూరు : సీపీఎం అఖిల భారత కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం కమ్యూనిస్టులకు తీరని లోటని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ అన్నారు. శుక్రవారం తొర్రూరు మండల కేంద్రంలో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల స్తూపం దగ్గర ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏచూరి మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని, పేద ప్రజల హక్కుల కోసం అనేక ఉద్యమాలను రూపొందించిన మహామేధావి అని కొనియాడారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎండీ యాకుబ్, మండల కమిటీ సభ్యులు డోనుక దుర్గయ్య, పట్టణ కార్యదర్శి జమ్ము లక్ష్మీను, దస్తగిరి, రాజబాబు, శ్రీను, వెంకన్న, రవి, భాస్కర్, సాంబయ్య, స్వామి, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

ఫిజికల్ కలెక్షన్!

- సీఎంఆర్ కోసం ప్రభుత్వం రైస్ మిల్లులకు ధాన్యం కేటాయింపు
- నిర్దేశత గడువు ప్రకారం సీఎంఆర్ డెలివరీ చేయని కొన్ని రైస్ మిల్లులు
- రైస్ మిల్లుల్లో ఫిజికల్ వెరిఫికేషన్ చేపట్టిన అధికారులు
- ధాన్యం నిల్వల్లో తేడా ఉన్నట్లు వెలుగులోకి వస్తున్న వైనం
- బాధ్యులపై చర్యలు తీసుకోవడానికి బదులు బేరసారాలకు ఛాన్స్
- అందిన కాడికి దండుకుని అక్రమార్కులకు హెల్ప్
- హనుమకొండ జిల్లాలో చర్చనీయమైన పీవీ వ్యవహారం

అక్షరదర్బార్, నిఘా విభాగం: ప్రభుత్వ శాఖల్లో కొందరు అధికారులు కంచె చేను మేసిన తరహాలో వ్యవహరిస్తున్నారు. అక్రమార్జనే టార్గెట్ గా ముందుకు సాగుతున్నారు. ఈ నేపథ్యంలో తమ పరిధిలో అక్రమాలను గుర్తించి వాటిని క్యాష్ చేసుకుంటున్నారు. ఉన్నతాధికారులు సైతం తమ స్వప్రయోజనాలే లక్ష్యంగా పెట్టుకోవడంతో అక్రమాలకు అడ్డూ అదుపు లేకుండా పోతుంది. దీంతో అక్రమార్కులు సేఫ్ గా ఉంటున్నారు. కీలకమైన పౌరసరఫరాల శాఖలోనూ ఇదే పరిస్థితి కొనసాగుతుంది. ప్రభుత్వం కేటాయించిన ధాన్యాన్ని మార్కెట్ కు తరలించిన రైస్ మిల్లర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు అందిన కాడికి దండుకోవడానికే ప్రాధాన్యం ఇస్తుండటం విమర్శలకు తావిస్తోంది. ఫిజికల్ వెరిఫికేషన్ (భౌతిక ధ్రువీకరణ) లో ధాన్యం నిలువల్లో తేడాలు ఉన్నట్లు బయటపడగానే బాధ్యులపై వేటు వేయటానికి బదులు బేరసారాలకు అవకాశం ఇస్తున్నారు. ఈ క్రమంలో అవగాహన కుదరగానే ముడుపులు పుచ్చుకొని సర్దుబాటు కోసం ఛాన్స్ ఇస్తూ అక్రమార్కులకు సహకరిస్తున్నారు. తాజాగా కొద్ది రోజుల నుంచి హనుమకొండ జిల్లాలో ఇదే జరుగుతున్నట్లు తెలిసింది.

– ధాన్యం నిల్వల్లో తేడా

ప్రతి సంవత్సరం ఖరీఫ్, రబీ సీజన్లలో రైతుల నుంచి మద్దతు ధరతో నేరుగా కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని ప్రభుత్వం కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) కోసం రైస్ మిల్లులకు కేటాయిస్తుంది. ఈ ధాన్యాన్ని మిల్లింగ్ చేసి ప్రభుత్వం నిర్దేశించిన గడువు ప్రకారం రైస్ మిల్లర్లు సర్కార్ కు సీఎంఆర్ డెలివరీ చేయాల్సి ఉంటుంది. ఇందులో భాగంగా గత సంవత్సరం ఖరీఫ్ సీజన్ లో ప్రభుత్వం నుంచి ఖరీఫ్ ధాన్యాన్ని పొందిన రైస్ మిల్లర్లు ఈ నెలాఖరులోగా సీఎంఆర్ వందశాతం డెలివరీ చేయాలని ప్రభుత్వం గడువు నిర్దేశించింది. అయితే హనుమకొండ జిల్లాలో గత సంవత్సరం ఖరీఫ్ సీజన్ లో సర్కారు నుంచి ధాన్యం పలు రైస్ మిల్లుల నిర్వాహకులు ప్రస్తుతం నిర్దేశిత గడువు ప్రకారం ప్రభుత్వానికి సీఎంఆర్ డెలివరీ చేయడంలో వెనుకబడి ఉన్నట్లు తెలిసింది. సీఎంఆర్ వంద శాతం డెలివరీ చేయాల్సిన గడువు సమీపించినప్పటికీ కొన్ని రైస్ మిల్లుల యజమానులు టార్గెట్ కు బాగా దూరంగా ఉన్నట్లు సమాచారం. జిల్లాలో ఇలాంటి రైస్ మిల్లులను సంబంధిత అధికారులు ఇటీవల గుర్తించారు. ఈ మేరకు సదరు రైస్ మిల్లుల్లో ఫిజికల్ వెరిఫికేషన్ (పీఆర్) కు నిర్ణయించినట్లు సమాచారం. ఇందులో భాగంగా కొద్ది రోజుల నుంచి పౌరసరఫరాల శాఖలోని అధికారుల బృందం ఆ రైస్ మిల్లులను సందర్శించి ప్రభుత్వం గత ఖరీఫ్ సీజన్ లో కేటాయించిన ధాన్యం నిల్వలను పరిశీలిస్తుంది. ఈ క్రమంలో వివిధ రైస్ మిల్లుల్లో గత ఖరీఫ్ ధాన్యం నిల్వల్లో తేడాలు ఉన్నట్లు, కొన్ని మిల్లుల్లో ప్రభుత్వం కేటాయించిన ధాన్యం నిల్వల్లో ఉండాల్సిన వాటికంటే తక్కువగా ఉన్నట్లు పీవీలో బయటపడిందని తెలిసింది. దీంతో బాధ్యులైన రైస్ మిల్లర్లు కొందరు సంబంధిత అధికారులను సంప్రదించి సర్దుబాటు కోసం తమకు అవకాశం కల్పించాలని కోరుతున్నట్లు సమాచారం. ఈ వ్యవహారంలో కీలక నిర్ణయం తీసుకోవాల్సిన జిల్లాలోని ఓ ఉన్నతాధికారిని కూడా వారు అప్రోచ్ అవుతున్నట్లు తెలిసింది. దీంతో అక్రమాలకు పాల్పడిన రైస్ మిల్లర్లు పెద్ద మొత్తంలో ముడుపులను సమర్పించుకొని చట్టపరమైన చర్యల నుంచి ప్రస్తుతం బయటపడుతున్నట్లు తెలిసింది. రూ.లక్షలు చేతులు మారుతున్న ఈ అంశం రైస్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారినట్లు సమాచారం.

గ్రామాల అభివృద్ధి కృషిచేయాలి

ఎమ్మె ల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి కలెక్టరేట్‌లో జీపీ స్పెషల్ ఆఫీసర్లతో సమీక్ష

అక్షర దర్బార్, భూపాలపల్లి: జిల్లాలోని వివిధ శాఖల అధికారులు అంతా కలిసి సమన్వయంతో పనిచేస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, విధుల్లో ఎట్టిపరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయవద్దని భూపాలపల్లి ఎమ్మె ల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం భూపాలపల్లి కలెక్టరేట్ లోని ఐడివోసీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జడ్పీ సీఈవో, జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) విజయలక్ష్మీ, జిల్లా పంచాయతీ అధికారి నారాయణ రావుతో కలిసి ఎమ్మె ల్యే గండ్ర అన్ని గ్రామాల స్పెషల్ ఆఫీసర్లతో సుమారు రెండు గంటల పాటు సుదీర్ఘంగా సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ.. జీపి ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులతో కలిసి సమన్వయంతో పనిచేస్తేనే నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు ప్రతీ రోజూ గ్రామంలో పర్యటిస్తూ ప్రజాసమస్యలను గుర్తించి వాటి పరిష్కార మార్గాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో ఫాగింగ్ చేయాలని కోరారు. కొన్ని గ్రామాలల్లో పంచాయతీ

కార్యదర్శుల పనితీరు సరిగా లేదని ఎమ్మె ల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామాల్లో విధులు నిర్వర్తించే సెక్రటరీలే తనకి బలం, బలగం అని, వారు (సెక్రటరీలు) బాగా పనిచేస్తేనే మంచి పేరు వస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, అందుకు ఎన్ని నిధులైనా ఖర్చు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు ఎమ్మె ల్యే తెలిపారు. అర్హులైన ప్రతీ పేద కుటుంబానికి సంక్షేమ పథకాలను ఎలాంటి పైరవీలకు తావులేకుండా అధికారులు సంక్షేమ పథకాలను అందించేలా చూడాలని సూచించారు.

పరకాల పాలిటెక్నిక్ కళాశాలను అప్‌గ్రేడ్ చేయాలి

అక్షర దర్బార్, పరకాల: తెలంగాణ ఉద్యమానికి ఊపిరిపోసిన పరకాల పాలిటెక్నిక్ కళాశాలను బీటెక్ కళాశాలగా మార్చాలని భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి కోరారు. ఆయన మాట్లాడుతూ వరంగల్ లో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను కాలేజ్ సర్వీస్ కమిషన్ మంత్రివర్గంలో బీటెక్ కళాశాలగా అప్డేట్ చేశారని తెలిపారు. అదేవిధంగా పరకాల పట్టణంలో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను బీటెక్ కళాశాలగా మార్చాలని కోరారు. పట్టణంలో ప్రభుత్వ వైద్య కళాశాల, వంద పడకల ఆసుపత్రి, బీటెక్ కళాశాల తోపాటు నిరుద్యోగులకు ఎక్కువ శాతం టెక్స్టైల్ పార్కులో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

అక్రమ అరెస్టులు దారుణం

అక్షర దర్బార్, సంగెం : ప్రజా పాలన ముసుగులో రేవంత్ నియంత పాలన చేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మె ల్యేలపై పోలీసుల తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని సంగెం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పసునూరి సారంగపాణి అన్నారు. దాడి చేసిన కాంగ్రెస్ గూండాలను వదిలి బీఆర్ఎస్ నేతలను అరెస్టు చేయడం సిగ్గుచేటని అన్నారు. సీఎం కనుసన్నల్లో సాగుతున్న ఈ అక్రమ విధానాలను తెలంగాణ సమాజం గమనిస్తోందని. నిర్భందాలు, అరెస్టులు ఆంక్షలు బీఆర్ఎస్ పార్టీకి కొత్తకాదని అన్నారు. అరెస్టులకు బెదిరేది లేదని అధికారం ఎవరికీ శాశ్వతం కాదని అన్నారు. అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజా క్షేత్రంలో గుణపాఠం తప్పదని పసునూరి సారంగపణి అన్నారు. సంగెం పోలీసు స్టేషన్లో అరెస్ట్ చేసిన వారిలో పరకాల నియోజకవర్గ జాగృతి అద్యక్షుడు మునుకుంట్ల చంద్రశేఖర్, సంగెం మాజీ సర్పంచ్ గుండేటి బాబు,ఉప సర్పంచ్ కక్కెర్ల శరత్ బాబు,మండల నాయకులు మెట్టుపెల్లి కొమురయ్య,కత్తి రమేష్, వేల్పుల ఆంజనేయులు,సంగెం మండల యూత్ అద్యక్షుడు పెండ్లి పురుషోత్తం రెడ్డి,ఎలుగూర్ రంగంపేట ప్రధాన కార్యదర్శి ఇమ్మ డి సుమన్ తదితరులు ఉన్నారు.